# దేశ శ్రేయస్సుకై అన్ని పార్టీలూ ఏకం కావాలి

***దివ్యాత్మస్వరూపులారా!*** నేను ఒక రాష్ట్రాన్ని గురించిగాని, ఒక ప్రదేశాన్ని గురించి గాని మాట్లాడను. నాకు ఇట్టి భేదము లేదు. ఒక్క భారతదేశమే నాకు ప్రధానము.

**పరమ పావనమైన భారతావనియందు**
**సహనమన్నదె మనకు చక్కదనము**
**వ్రతములన్నిటియందు వన్నె గాంచినయట్టి**
**ఘన సత్యశీలమే కఠిన తపము**
**మధుర భావంబేది మన దేశమందన్న**
**మాతృభావముకన్న మాన్యమెద్ది?**
**ప్రాణంబుకంటెను మానంబె ఘనమను**
**మన దేశ నీతిని మంటగలిపి**
**నేటికిచ్చిరి పరదేశ నీతులరసి**
**వెస విచిత్ర స్వేచ్ఛయను విచ్చుకత్తె**
**ఔర! ఏమందు భారత పాలనంబు**
**ఏనుగెట్టుల తన బలమెఋగలేదొ**
**అట్టులైనారు మన భారతీయులు నేడు**

భారతీయులందరూ కలసి భారతదేశమును భాగ్యవంతముగా తీర్చిదిద్దాలి. అది ఒక్క ప్రేమద్వారానే సాధ్యమవుతుంది. ఆత్మతత్త్వమొక్కటే అందరినీ ఏకం గావిస్తుంది.

**మతములన్నియు వేరు, మార్గంబు ఒక్కటె**
**వస్త్ర భేదము వేరు, వస్తువొకటె**
**శృంగారములు వేరు, బంగార మొక్కటె**
**పసుల వన్నెలు వేరు, పాలు ఒకటె**

sri sathyasaivachanamrutam

## తేదీ 21.1.2007, నెహ్రూ ఇండోర్ స్టేడియం, చెన్నై

**జీవజాతులు వేరు, జీవుండు ఒక్కటె**
**కులములన్నియు వేరు, పుటుక ఒకటె**
**దర్శనంబులు వేరు, దైవమ్ము ఒక్కటె**
**పూలజాతులు వేరు, పూజ ఒకటె**
**తెలియలేకను మానవుల్ తెలివి తప్పి**
**బ్రతుకుకోసము బహుబంధ బద్ధులైరి**
**ఇంతకన్నను వేరెద్ది ఎఱుకపరతు?!**

**సాధు సద్గుణ గణ్యులౌ సభ్యులార!**

కనుక, ప్రేమస్వరూపులారా! మనము ఎట్టి భేదమూ పెట్టుకోకూడదు. అందరి హృదయమునందు ఒక్క ఆత్మ మాత్రమే ప్రకాశిస్తున్నది. వేష, భాషలు వేరువేరు కావచ్చు. రూపములు వేరైనా, నామములు వేరైనా అందరిలో ఉన్న ఆత్మతత్త్వం ఒక్కటే అనే సత్యాన్ని గుర్తించి వర్తించేవాడే నిజమైన భారతీయుడు. భేదము లన్నీ వ్యక్తులు కల్పించుకున్నవే! కేవలం గుర్తుకోసం ఒక్కొక్క రూపానికి ఒక్కొక్క పేరు పెట్టుకుంటున్నారు. దైవత్వమునకు ఎట్టి రూపమూ లేదు. దానినే 'ఆత్మ' అన్నారు. దానిని మనం ఆధారం చేసుకోవాలి. దానినే మనము ప్రేమించాలి. అదే నిజమైన మానవతా గుణము. అదే సత్యము, ధర్మము, శాంతి, ప్రేమ, అహింస. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడే శాంతి ఉంటుంది. అక్కడే సత్యముంటుంది. సత్యము ఒక్కటే. అది రెండు కాదు. అట్టి సత్యమార్గమును అనుసరిస్తూ ఉంటే మనకు ఎట్టి ఆపదలూ, ఎట్టి కష్టములూ సంభవించవు.

### అందరినీ ప్రేమించడమే నిజమైన భక్తి

ప్రతి మానవుడుకూడను సాటి వ్యక్తులను అన్నదమ్ములవలె, అక్కచెల్లెళ్ళవలె ప్రేమించాలి. ఇదే నిజమైన భక్తి. లౌకిక జీవితములో మన కర్తవ్యమును మనం నిర్వర్తించాలి. ఆధ్యాత్మికములో అందరియందు ఒకేవిధమైన ప్రేమను కలిగియుండాలి. నీకెవరైనా విరోధి ఎదురైతే మొహం ప్రక్కకి తిప్పుకోకూడదు. 'హలో బ్రదర్, హౌ ఆర్ యు?' అని పలుకరించాలి. అప్పుడు అతనుకూడను 'హౌ ఆర్ యు బ్రదర్?' అని నిన్ను

sri sathyasaivachanamrutam

పలుకరిస్తాడు. 'హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్'. ఎవ్వరినీ మనము బాధించకూడదు. 'లవ్ ఆల్, సర్వ్ ఆల్.' అందరినీ ప్రేమించాలి. ఆ ప్రేమ దైవత్వానికి చేరిపోతుంది. ప్రేమయే అందరినీ ఆకర్షిస్తుంది.

**స్వార్థత్యాగంవల్లనే ఆత్మసాక్షాత్కార ప్రాప్తి**

దైవత్వమును మనలోనే పెట్టుకొని అది ఎక్కడో ఉన్నదని భ్రమించి దానికోసం ప్రాకులాడటం అజ్ఞానం. దైవత్వము మనయందే ఉన్నదన్న 'సెల్ఫ్ కాన్ఫిడెన్స్' (ఆత్మవిశ్వాసము)ను పెట్టుకోవాలి. ఆత్మవిశ్వాసము ఉన్నప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుంది. ఆత్మసంతృప్తి కలిగినప్పుడే స్వార్థాన్ని త్యాగం చేస్తావు. ఎప్పుడు స్వార్థాన్ని త్యాగం చేస్తావో అప్పుడే ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. కాబట్టి, ఆత్మసాక్షాత్కారమంటే ఏదో బయటినుండి తెచ్చుకొనేది కాదు. మీరు ఏ కోటీశ్వరుడినైనా అడిగి చూడండి. 'ఏమండీ, మీరు బాగున్నారా?' అని ప్రశ్నిస్తే, 'నాకు డబ్బు ఉంది, ఇళ్ళున్నాయి. అన్నీ ఉన్నాయిగాని, మనశ్శాంతి లేదు' అంటాడు. శాంతి అనేది బయట లేదు; మనలోనే ఉంది. నీలోనే ఉన్న 'పీస్' (శాంతి)ని నీవు 'పీసెస్' (ముక్కలు) చేసుకోవడంచేతనే నీకు 'పీస్' లేనట్లుగా అనిపిస్తోంది.

మనము ఎట్టి భేదములూ పెట్టుకోకుండా ప్రేమచేత ఐకమత్యంగా మెలగాలి. జగత్తులో మనమంతా ఒకే కుటుంబానికి చెందినవారం. అందరం ఒక ఫ్యామిలీగా ఉండటానికి బదులు వేరువేరుగా భావించుకొని దేశాన్ని చెడుపుకుంటున్నాము. మనము ఎట్టి భేదానికీ చోటివ్వకూడదు. వేదము చెప్పింది, 'నకర్మణా నప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః' డబ్బు ఈనాడు ఉంటుంది, రేపు పోతుంది. ఏదీ శాశ్వతం కాదు. 'కాన్షియస్‌నెస్' (ఆత్మతత్త్వము) ఒక్కటే శాశ్వతము. దానిని మనము ఆధారం చేసుకోవాలి. ఏ భేదమూ పెట్టుకోకుండా అందరిలో ఉన్న ఆత్మతత్త్వము ఒక్కటే అనే భావము పెట్టుకుంటే అందరికీ ఆనందము కలుగుతుంది. "అతను సంతోషంగా ఉన్నాడు. నేను దుఃఖంగా ఉన్నాను" – ఈవిధమైన భేదములు ఎందుకు వస్తున్నాయి? దుఃఖము, ఆనందము రెండూ వేరువేరు కాదు. [illegible]

sri sathyasai vachanamrutam

## తేదీ 21.1.2007, నెహ్రూ ఇండోర్ స్టేడియం, చెన్నై

□□□□□. రెండు బాధల మధ్యగల విరామమే ఆనందము. బాధలే లేకపోతే ఆనందమే కలుగదు. కనుకనే మనము ఈ రెండింటినీ సమానముగా చూసుకోవాలి.

**సంపాదించిన డబ్బును సద్వినియోగం చేయండి**

బీదలను చూస్తే నాకు ఎంతో బాధ వేస్తుంది. ఒకతూరి నేను రాజమండ్రి నుంచి కారులో మద్రాసుకు వస్తున్నాను. కారులో నాతోపాటు ఇద్దరు భక్తులున్నారు. మా వెనుక అనేక కార్లు వస్తున్నాయి. ఇక్కడికి వస్తుంటే ఒకచోట 'ఇదేమిటి?' అని అడిగాను. 'ఇది రెడ్ హిల్స్' అని చెప్పారు. అక్కడికి వచ్చి నిలిచే వర్షపునీటిని పంటలకు పెట్టుకుంటున్నారని చెప్పారు. అప్పుడు వర్షాలు లేకపోవడంవల్ల అది నిరుపయోగంగా ఉంది. చిన్నచిన్న పిల్లలు అక్కడ మురికిగుంటల్లో ఉన్న నీటిని త్రాగటం మాకు కనిపించింది. అదే నీటిని వంటకు కూడా ఉపయోగపెడుతున్నారని చెప్పారు. అటువంటి కలుషితమైన నీటిని త్రాగడంవల్ల ఆరోగ్యాన్ని మనం చేతులారా పాడుచేసుకున్నవారమవుతాము. మన ఆరోగ్యంపై ప్రభావం చూపేవి ముఖ్యంగా మూడు – నీరు, భోజనము, మనం సంచరించే వాతావరణము. ఈ మూడూ పరిశుద్ధమైనవిగా ఉన్నప్పుడే మానవుని ఆరోగ్యం చక్కగా ఉంటుంది. ఈనాడు మనం త్రాగే నీరు, తినే తిండి, పీల్చే గాలి సరిగా లేకపోవడంచేతనే మన ఆరోగ్యం చెడిపోతున్నది.

నేను చెప్పాను, "అయ్యా! మన మద్రాసులో కావలసినంతమంది ధనవంతులు ఉన్నారు. వీరంతా ఎందుకు త్యాగమునకు పూనుకోకూడదు? తమ ఇంటి ముందుకు ఎవరైనా భిక్షగాడు వస్తే వానిని తరిమి పంపుతారు. లేకపోతే వానిపైకి కుక్కల్ని విడుస్తారు. సమాజ సంక్షేమంకోసం ఒక్క నయాపైసా అయినా ఇస్తున్నారా? దేశానికి, ప్రజలకు కొంతవరకైనా సహాయం చేయకూడదా? మంచినీరందించి దాహార్తుల బాధను నివారణ గావించకూడదా? సినిమాలకు, సిగరెట్లకు, కాఫీలకు, తిండి తీర్థాలకు కావలసినంత డబ్బు ఖర్చు పెడతారు. ఈవిధంగా డబ్బును దుర్వినియోగం చేసే బదులు బీదపిల్లలకు గుక్కెడు మంచినీరందించడానికి మీకు చేతకాదా?" మానవునికి ఆరోగ్యము, విద్య, నీరు ఈ మూడూ ప్రధానమైనవి. ఈనాటి ఎడ్యుకేషన్ పరిస్థితి చూస్తే, ఏ చిన్నక్లాసులో అడ్మిషను కావాలన్నా

sri sathyasai vachanamrutam

ఎంతో డబ్బు కట్టాలి. దానిపైన నెలనెలా ఫీజులు చెల్లించాలి. బీదప్రజలు అంత డబ్బును ఎక్కడినుండి తేగలరు? 'మనవద్ద ఉన్న డబ్బు మనది కాదు. ఇది భగవంతుని వరప్రసాదము' అనే పవిత్రమైన భావంతో ఆ డబ్బును ప్రజల సంక్షేమంకోసం వినియోగించాలి.

అలెగ్జాండర్ అనేక దేశాలను జయిస్తూ సింధూనది దాటి హిందూ దేశంపై పడాలని వచ్చాడు. కాని, అతని ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. డాక్టర్లు వచ్చి పరీక్షించి, "పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. ప్రాణం ఇక కొద్దిసేపు మాత్రమే నిలుస్తుంది", అన్నారు. అప్పుడు అలెగ్జాండర్ తన మంత్రులను పిలిపించి, "నా ప్రాణం పోయిన తరువాత ఈ దేహాన్ని మన దేశానికి తీసుకు వెళ్ళి ఒక తెల్లని బట్టలో చుట్టి, చేతులు మాత్రం పైకి పెట్టి వీధివీధిలోను ఊరేగించండి. 'మహారాజుకు ఎందుకింత అవమానం చేస్తున్నారు?' అని ప్రజలు మిమ్మల్ని ప్రశ్నించవచ్చు. 'ఇది అవమానం చేయటం కాదు, ప్రపంచానికి ఒక గొప్ప సందేశాన్ని చాటే నిమిత్తమై మహారాజే ఈవిధంగా చేయమన్నారు' అని చెప్పండి" అన్నాడు. ఏమిటా సందేశం? "అలెగ్జాండర్ ఎన్ని దేశాలు జయించినా, ఎంత ధనాన్ని కూడబెట్టినా, ఎంత సైన్యం తన చుట్టూ ఉన్నా కట్టకడపటికి పోయేటప్పుడు తాను వట్టి చేతులతోనే పోయాడు" అనే విషయాన్ని ప్రపంచానికి చాటాలని అతని ఉద్దేశ్యం.

**గ్రామాల్లో స్కూళ్ళు, ఆసుపత్రులు కట్టించండి**

ఎంత సంపాదించినా మనం ఎవరికోసం దాచిపెట్టాలి? నీవు జాగ్రత్తగా కూడబెట్టిన సొమ్మంతా నీ బిడ్డలు వృథాగా ఖర్చు చేయవచ్చును. కనుక, నీవు జీవించి ఉండగానే సంపాదించిన ధనమును సద్వినియోగం చేయాలి. నేను నాకొరకు ఒక్క దమ్మిడీని ఉంచుకోను. ఎవరైనా డబ్బు పంపితే దానిని నేరుగా బ్యాంకుకు పంపించేస్తాను. ఆ డబ్బునే నేను ఈవిధంగా మంచినీటి పథకాలకు ఖర్చు పెడుతున్నాను. నేనీవిధంగా సత్కార్యాలు చేస్తూ రావడంచేత బ్యాంకుకు ఎక్కువగా వస్తుండాది డబ్బు. దానిని బ్యాంకులో పెట్టుకునేది దేనికోసం? సరియైన రీతిలో ఖర్చు పెట్టడంకోసం. అనేక గ్రామాల్లో చిన్నచిన్న పిల్లలు స్కూళ్ళకోసం అనేక మైళ్ళ దూరం నడిచి పోవలసి వస్తోంది. ఆయా గ్రామాల్లో స్కూళ్ళు పెట్టి

sri sathyasai vahanamrutam

ఆ పిల్లలకు సహాయం చేయండి. చాలామంది తల్లులు తమ బిడ్డలకు ఏదైనా అనారోగ్యం కలిగితే డాక్టర్లకు చూపించటానికి వాళ్ళను ఎత్తుకొని ఎక్కడో దూరంగా ఉన్న ఆసుపత్రులకు వెళ్ళవలసివస్తోంది. కనుక, ప్రతి పల్లెలోను ఒక హాస్పిటల్‌ను పెట్టండి. అనేక గ్రామాల్లో ప్రజలు నీళ్లు లేక చాలా అవస్థపడుతున్నారు. అక్కడక్కడ బోర్‌వెల్స్ త్రవ్వి దాంట్లో వచ్చిన నీటిని త్రాగుతున్నారు. కాని, అది ఎంతకాలము వస్తుంది? కొంతకాలం తరువాత ఎండిపోతుంది. మద్రాసువాళ్ళు, 'స్వామీ! మాకు త్రాగటానికి నీరు లేదు' అన్నారు. 'మీరేమీ భయపడకండి. అందరికీ దేవుడున్నాడు. ఆయనను ప్రార్థన చేయండి. తప్పక మీకు నీరు లభిస్తుంది. కొద్ది దినాలలోనే మద్రాసుకు త్రాగు నీరు ఇస్తాను' అని చెప్పాను. ఇంతేకాదు, పంటలకు కావలసిన నీరుకూడా అందిస్తానని చెప్పాను.

**సమాజానికి ఉపకరించని చదువు నిరర్థకం**

సరియైన వైద్యసహాయం అందక పేద ప్రజలు పడుతున్న అవస్థ చూసి నేను హాస్పిటల్స్ కట్టించాను. రెండు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నెలకొల్పాను. ఒక్కొక్క బిల్డింగుకు కోట్లాది రూపాయలు ఖర్చయింది. ఆ హాస్పిటల్స్‌లో చేరిన వారికి ఫ్రీగా మందు లిస్తున్నాము. ఫ్రీగా భోజనం పెడుతున్నాము. వైద్యాలయాలే కాదు, మేము విద్యాలయాలుకూడా కట్టించాము. ఎందరో పిల్లలు ఎక్కడెక్కడి నుండో వచ్చి చేరుతున్నారు. వీళ్ళెవ్వరిదగ్గరనుండి ఒక కాసైనా కలెక్టు చేయటం లేదు. ఎగ్జామినేషను ఫీజు కూడా లేదు. ఆవిధంగా విద్యను పూర్తిగా ఉచితంగా అందించడంచేత కొన్ని వేలమంది వచ్చి చదువుకొని పోతున్నారు. (భగవాన్ ఆదేశం మేరకు కొందరు విద్యార్థులు వేదికపైకి వచ్చి నిలబడ్డారు) వీళ్ళంతా పోస్టు గ్రాడ్యుయేట్లు. ఎమ్.ఏ., ఎమ్.ఎస్‌సి., ఎమ్.బి.ఎ. ఇలాంటి పెద్దపెద్ద కోర్సులు పూర్తిచేసి నావెంట తిరుగుతున్నారు. 'మాకేమైనా పని ఇవ్వండి స్వామీ! మేము చేస్తాము' అంటున్నారు. అందుకోసమే వాళ్లకు 'విలేజి వర్క్' ఇచ్చేశాను. పల్లెల్లో ఉన్న బీదవాళ్ళకు ఇంటింటికీ పోయి ఆహారం అందించాలి. ఈవిధంగా బీదలకు సేవ చేయకపోతే చదివిన చదువువల్ల ఏమి ప్రయోజనం! ఈ దేశంలో ఎంతమంది గొప్పగొప్ప చదువరులు లేరు! కాని, వాళ్ళు సంపాదనలో హీరోలు, సేవలో జీరోలు! సంపాదన ప్రధానం కాదు, మనం

srisathyasaivachanamrutam

చేసే పని ప్రధానం. చదివిన చదువును వ్యర్థం చేయవద్దు. దానిని సమాజసేవలో ప్రవేశపెట్టినప్పుడే సార్థక మవుతుంది. (ఒక విద్యార్థిని చూపిస్తూ) ఈ పిల్లవాడు హిమాచల్ ప్రదేశ్‌నుండి వచ్చాడు. అమెరికా, రష్యా ఇంకా ఎక్కడెక్కడి నుండో వస్తున్నారు. రష్యన్లు అనేకమంది వస్తున్నారు. వారికి ఎంత భక్తి! ఎంత భక్తి! ఎంత భక్తి! "మీరు ఇంటింటికీ పోయి భోజనం పెట్టాలి" అని చెప్పి వారిని మా కాలేజీ పిల్లలతోపాటు గ్రామాలకు పంపించాను. ఒక్కొక్క ఇంటికీ వెళ్ళి వాళ్ళు ఆహారం, దుస్తులు అందిస్తున్నారు. ఈ సేవలో పాల్గొంటూ వాళ్ళు ఎంతో ఆనందాన్ని అనుభవిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు పొందుతున్న ఆనందం వర్ణనాతీతం.

**అన్నదానముకన్న అధిక దానంబేది?!**
**తల్లిదండ్రులకన్న దైవమేది?!**
**జపతపంబులకన్న సత్యశీలంబేది?!**
**సుజన సంగతికన్న చూడ లాభంబేది?!**
**క్రోధముకన్న శత్రుత్వమేది?!**
**దయకంటె ఎక్కువ ధర్మమేది?!**

దయతో కూడినవాడే నిజమైన మానవుడు. దయ లేనివాడు మానవుడనే పేరుకే అనర్హుడు. మనం మానవులుగా పుట్టాము. 'నేను మానవుడను' అని చెప్పుకుంటూ మృగములవలె ప్రవర్తించకూడదు. పోట్లాడటము, చంపుకోవటము మృగ లక్షణాలేగాని, మనుష్యులయొక్క లక్షణాలు కావు. కోతులలో సహితం కనిపించని స్వార్థం ఈనాటి మనిషిలో కనిపిస్తోంది. స్వార్థం తప్ప పరార్థమనేది కనిపించటం లేదు. ఏ పని చేసినా కేవలం తన స్వార్థ, స్వప్రయోజనాలను లక్ష్యమునందు ఉంచుకొంటున్నాడు. సంగీతము, సాహిత్యము, రాజకీయము మొదలైన అన్ని రంగాలూ స్వార్థంతో కలుషితమైనాయి.

ప్రేమస్వరూపులారా! మీరందరూ మంచి మనసుతో ఉండి ఒకరినొకరు ప్రేమించండి. ఎవ్వరినీ ద్వేషించకండి. అందరి క్షేమాన్ని కోరండి. లోకమంతా సుఖముగా ఉన్నప్పుడే మనముకూడా సుఖముగా ఉండగలము. లోకములో సుఖము లేకపోతే మనకు మాత్రమే



srisathyasaivachanamrutam

ప్రత్యేకంగా ఎట్లా వస్తుంది సుఖము! కాబట్టి, నిత్యము 'లోకాస్సమస్తా స్సుఖినో భవంతు' అని ప్రార్థించండి. మీరంతా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళవలె కలసి మెలసి ఉండాలని నేను ఆశిస్తున్నాను. ధనము పొట్టను నింపుతుందేగాని, మనస్సుకు సంతృప్తి కలిగించలేదు. Money comes and goes, morality comes and grows. కనుక, నైతిక విలువలను అభివృద్ధిపరచుకోండి. అప్పుడే మనము నిజమైన మానవులమని పేరు పొందుతాము.

**అందరినీ దైవస్వరూపులుగా భావించి సేవించండి**

ఆధ్యాత్మిక మార్గంలో గట్టి పట్టుదల అవసరం. ఒక్కదానిని పట్టుకున్నప్పుడు, ఏమైనా సరే దానిని వదలకూడదు.

**పట్టినదేదియో పట్టనే పట్టితివి**
**పట్టు నెగ్గెడుదాక అట్టెయుండు**
**కోరినదేదియో కోరనే కోరితివి**
**కోర్కె చెల్లెడుదాక కొలిచియుండు**
**అడిగినదేదియో అడుగనే అడిగితివి**
**అడిగినదిడుదాక విడువకుండు**
**తలచినదేదియో తలచనే తలచితివి**
**తలపు తీరెడు దాక తరలకుండు**
**పోరు పడలేక తానైన ప్రోవవలయు**
**ఒడలు తెలియక నీవైన అడుగవలయు**
**అంతియేకాని మధ్యలో ఆపివేసి**
**తిరిగి పోవుట భక్తుని దీక్ష కాదు**

ఎవరికైనా ఏదైనా కష్టం వస్తే మీరు పదిమంది పోయి వారితో ప్రేమగా మాట్లాడండి. అదే వారికి ఎంతో సంతృప్తి కల్గిస్తుంది. మనమందరం దైవ స్వరూపులమే! ఒక్క సాయిబాబా మాత్రమే దేవుడనే భావము మీరు పెట్టుకో కూడదు. మీ అందరియందు దేవుడున్నాడు.

sri sathyasai vachanamrutam

మీరందరూ దేవుళ్ళే! కనుక, అందరినీ దైవ స్వరూపులుగా భావించుకొని అందరికీ సహాయం చేయండి. అదే ముఖ్యమైనది. ఈ సత్యాన్ని గుర్తించి వర్తించినటువంటివారు ఎంతనో బాగుపడతారు. ఒక పార్టీనిగాని, ఒక వ్యక్తినిగాని ఉద్దేశించి నేను చెప్పటం లేదు. దేశశ్రేయస్సుకొరకు నేను చెపుతున్నాను. వ్యక్తి బాగుపడితే దేశమంతా బాగుపడుతుంది. చేతికి ఐదు వ్రేళ్లున్నాయి. ఇవన్నీ ఏకమైనప్పుడే ఒక వస్తువును పట్టుకోవడానికి వీలవుతుంది. అదేవిధముగా అన్ని పార్టీలవారు ఏకం కావాలి. ఒక పార్టీవారిని చూసి మరొక పార్టీవారు ద్వేషించకూడదు. వాళ్ళ ఇష్టమును వాళ్ళు అనుసరించనీ. నీ ఇష్టమును నీవు చూసుకో. అంతేగాని, ఇంకొక పార్టీనిగాని, ఇంకొక మతాన్నిగాని మనము ద్వేషించకూడదు. కనుక, మీరు ఎవ్వరినీ ద్వేషించకుండా ఐకమత్యంతో అందరూ ఏకంగా ఉండాలని నేను ఆశిస్తున్నాను.

**(తేదీ 21.1.2007, నెహ్రూ ఇండోర్ స్టేడియం, చెన్నై)**

sri sathyasai vachanamrutam